కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
గురువారం 01 ఫిబ్రవరి 2024 9 పేజీలు



# ఆలయ అభివృద్ధికి రూ.20 కోట్లు

### - పట్టణ అభివృద్ధికి త్వరలో రూ.35 కోట్లు - సీఎం అధ్యక్షతన వీటీఏడీఏ సమీక్ష సమావేశం

**సూర్య వేములవాడ**



(వివరాలు 2లో)




## రేపటినుండి గ్రామాల్లో

# ప్రత్యేక అధికారుల పాలన

### - నేటితో ముగియనున్న సర్పంచుల పదవీకాలం
### - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**సూర్య జగిత్యాల**

సర్పంచ్‌ల పదవీకాలం నేటితో ముగియనుండటంతో శుక్రవారం నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. పార్లమెంట్ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే 2011లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో 2013 వరకు ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారులే గ్రామాల్లో పాలన కొనసాగించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన వైపే మొగ్గు చూపింది. ఈ నేపథ్యంలో అధికారులు గ్రామాలకు ప్రత్యేక అధికారులను కేటాయించారు. జగిత్యాల జిల్లాలో అధికారికంగా 18 మండలాలు ఉండగా 380 గ్రామాలు ఉన్నాయి. సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 1తో (మిగతా 2లో)

# యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా

### - గుట్టలు మాయం చేస్తున్న మట్టి మాఫియా
### - సెలవు దినాల్లో రెచ్చిపోతున్న మాఫియా
### - మైనింగ్,రెవిన్యూ అనుమతులు భేఖాతర్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల వ్యాప్తంగా అక్రమ మట్టి,ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. అక్రమ మట్టి ఇసుక మాఫియా పై సరైన నిఘా లేక అక్రమార్కులు నిత్యం రెచ్చిపోతున్నారు.రోజూ వేలాది గా ట్రాక్టర్ లతో అక్రమ మట్టి, ఇసుక రవాణా చేస్తూ డబ్బులు వెనకేసుకుంటున్నారు. ఇక సెలవుల్లో వారు అడిందే ఆట పాడిందే (మిగతా 2లో)



# ప్రజా సేవ చేయడమే మన కర్తవ్యం

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

### - మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే
### - సర్పంచులకి ఘనంగా సత్కారం

**సూర్య,కరీంనగర్ రూరల్**

ప్రజలకు నిరంతర సేవ చేయటం మన కర్తవ్యమని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు, ఈ సందర్భంగా బుధవారంతో పదవి కాలం ముగుస్తున్న (మిగతా 2లో)



# బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన 13 మంది కౌన్సిలర్లు

**సూర్య జమ్మికుంట**

హుజురాబాద్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి భారీ షాక్ తగిలింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13మంది కౌన్సిలర్లు బీఆరెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం లిఖిత పూర్వకంగా ప్రకటించారు. హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు పలు వాహానాల్లో ఉదయం గాంధీ భవన్ కు తరిలి వెళ్లారు. అక్కడి నుండి బీఆరెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గల కారణాలను ఓ వీడియో ద్వారా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, అవక తవకలకు పాల్పడుతూ అడ్డగోలు బిల్లులు విడుదల చేసుకున్నారని ఆరోపించారు. కొన్ని కారణాల వల్ల తాము చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని, ఈ సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్న చైర్మన్ వైఖరిలో మార్పు రావడం లేదని తెలిపారు. చైర్మన్ కట్టడి చేసే సత్తా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదని, అందుకోసమే తాము మూకుమ్మడి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.



# ఆలయ అభివృద్ధికి రూ.20 కోట్లు

**- పట్టణ అభివృద్ధికి త్వరలో రూ.35 కోట్లు - సీఎం అధ్యక్షతన వీటీఏడీఏ సమీక్ష సమావేశం**

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ. 20 కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీ సంక్షేమ%ు% రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పోన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, హెచ్ఎండిఏ కమిషనర్ దాన కిషోర్, విటిడిఏ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ పి గౌతమి, దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్,శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో డి కృష్ణాప్రసాద్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అవినాష్ సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి,బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి నమూనాలను, పార్కింగ్ స్థలంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను, శివార్చన మండప



నిర్మాణలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వీటీడీఏ వైస్ చైర్మన్ అనురాగ్ జయంతి ముఖ్యమంత్రికి వివరించారు. గతంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికై హెచ్ఎండిఏ సాఫ్ట్ లోన్ ద్వారా మంజూరు కాబడి నిలిచిపోయిన 20 కోట్ల నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హెచ్ఎండిఏ సాఫ్ట్ లోన్ నిధుల ద్వారా జరుగుతున్న బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి, శివార్చన మండప నిర్మాణం, గుడి చెరువు సుందరికరణ,నటరాజ విగ్రహ ఏర్పాటు,పార్కు నిర్మాణ పనుల్లో వేగవంతం పెంచాలన్నారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధితో పాటు పార్కింగ్ స్థలాల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో వేగవంతం పెంచి సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. వేములవాడ పట్టణ ప్రజ లతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి 800 మీటర్ల వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. గుడి చెరువులోకి వివిధ కాలువల ద్వారా మురికి నీరు చేరకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. నూతన కాలువ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నూతన మురుగు కాలువ నిర్మాణానికి నిధుల విడుదల చేయాలని, మురుగు నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా నీరు శుద్ధి చేయాలని తెలిపారు.ప్రస్తుతం గుడి చెరువు విస్తీర్ణం,పార్కింగ్ స్థల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడగగానే నూతన మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన, వీటీడీఏ సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజన్న ప్రసాదాలు అందించి సత్కరించారు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రేపటినుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన

**- నేటితో ముగియనున్న సర్పంచుల పదవీకాలం - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**(మొదటి పేజి తరువాయి)**

ముగియనుండగా 2 వ తేదీ నుండి ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే సుమారు ఆరు నెలల కాలం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనున్నట్లు తెలుస్తోంది. తర్వాత ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందా లేదా మరికొద్ది నెలలు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుందా అని గ్రామాల్లో చర్చ కొనసాగుతుంది. గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవొలు, అగ్రికల్చర్ ఏవోలు, నాయబ్ తహసిల్దార్లు, ఆర్ఐలు, సూపరిండెంట్లు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, అన్ని శాఖల ఏఈలను ప్రభుత్వం నియమించింది. ప్రత్యేక అధికారులుగా నియమించబడిన అధికారులు తమ విధుల్లో భాగంగా గ్రామాల పరిపాలన కొనసాగించనున్నారు. స్పెషల్ ఆఫీసర్లకు డిజిటల్ కీ లు కేటాయించనున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి గ్రామ కార్యదర్శి, ప్రత్యేక అధికారులకు జాయింట్ అకౌంట్ ద్వారా వాటిని ఖర్చు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

**ప్రత్యేక అధికారుల పాలనకు ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్**

జిల్లాలో ప్రత్యేక అధికారుల పాలనకు ఏర్పాట్లు పూర్తి చేశాం. అన్ని గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరికి డిజిటల్ కీ లు కేటాయించి గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులకు సంయుక్తంగా చెక్ పవర్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.



ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తాం. ప్రత్యేకాధికారుల పాలన పారదర్శకంగా కొనసాగే విధంగా చూస్తాం. అవినీతికి తావు లేకుండా పరిపాలన కొనసాగుతుంది. అందరి సహకారంతో ప్రత్యేక అధికారుల పాలన జిల్లాలో విజయవంతం చేస్తాం.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- ఎస్ఐ వంశీ కృష్ణ**

**సూర్య, వీణవంక:**



సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పురంశెట్టి వెంకటేష్(27) తండ్రి రవీందర్ ఈనెల 27 సాయంత్రం 5 గంటలకు తన మొబైల్ ఫోన్ కు ఒక అపరిచిత వ్యక్తి నుండి బిట్ కాయిన్స్ ద్వారా మీరు ఎంత డబ్బు ఇన్వెస్ట్ మెంట్ చేస్తే అంత లాభాలు వస్తాయని తప్పుడు సంకేతాలు ఇచ్చి రూ. 6,42,040 మోసపూరితంగా కాజేశాడని తెలిపారు. ఆ తర్వాత ఎలాంటి సమాధానం ఇవ్వక పోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో, గుర్తు తెలియని వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. కావున గ్రామాల ప్రజలు, యువకులు మొబైల్ ఫోన్ లలో వచ్చే అనవసరమైన లింక్ లను ఓపెన్ చేయవద్దని, సైబర్ మోసగాళ్ల ఉచ్చు లో పడి ఆర్థికంగా మోసపోవద్దని తెలిపారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

**- గ్రామాల అభివృద్ధికై కేసిఆర్ కృషి - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక:**



గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసిఆర్ గ్రామాల అభివృద్ధికి కృషి చేశారనీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కొనియాడారు. వీణవంక మండలంలోని దేశాయిపల్లి నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి కేసిఆర్ ప్రభుత్వ 20 లక్షలు కేటాయించడంతో నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు గురువారం సర్పంచుల పదవికాలం ముగుస్తుండడంతో దీనికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు జడ్పీ చైర్మన్ విజయ లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి జరుగుతుందని నమ్మి కేసిఆర్ గ్రామాలకు పెద్ద పీట వేశారని అన్నారు. సర్పంచుల పదవి కాలం ముగిసే సమయంలో వారిని గౌరవించాలనే ఉద్దేశ్యముతో వారి హాయాంలోనే ప్రారంభోత్సవం చేశామన్నారు. నియోజక వర్గంలోని 106 గ్రామ పంచాయితీలు రెండు మున్సిపాలిటీ ల అభివృద్ధిలో ముందుంటానని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వారెవరు బిల్లులు చెల్లించకూడదన్నారు. గతంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ బిల్లులు కట్టవద్దని చెప్పారని, ఎవరైనా అధికారులు బిల్లుల కోసం వేధిస్తే ముఖ్యమంత్రి వీడియోతో పాటు తన వీడియోను చూపించాలన్నారు. ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వెంటనే అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సర్పంచ్‌తో పాటు పాలక వర్గాన్ని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ వనమాల సాదావా రెడ్డి, సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడివో కె. శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవ చేయడమే మన కర్తవ్యం

**(మొదటి పేజి తరువాయి)**



సందర్భంగా సర్పం చులను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఘనంగా సత్కరిం చారు, అనంతరం ఆయన అధిక ారులకు పలు సూచనలు చేశారు, ప్రభుత్వాలు మారుతా యి కాని ప్రజా సమస్యలు మాత్రం ఎప్పటికీ మారవు అని అన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వాలు మాత్రమే పరిష్కరించాలన్నారు, గ్రామాలలో సర్పంచులు నిధులు సరిగా రాకపోయినా భారంలో అయినా ప్రజలకు సేవలు చేస్తూ అండగా నిలిచారన్నారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం మనకు కల్పించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనులు చేయాలని సూచించారు, సర్పంచులు తమ పదవి కాలం ముగిసి నందున ప్రత్యేక అధికారుల పాలనలో కూడా ప్రజలకు సేవ చేసేలా సహకరించాల న్నారు.నిరంతరం మేము పర్యవేక్షిస్తున్న..రైతులు బాధ పడొద్దు..అదే లక్ష్యంగా అధికా రులు, నూతన ప్రభుత్వం పని చేయాలని కోరారు,ప్రజాప్రతినిధులు పదవిలో లేకున్నా ప్రజా సమస్యల్లో ముందుండాలన్నారు, ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు అందుబాటులోకి రావాలని కోరారు, పదేళ్లలో తెలంగాణ ను సాగులో అగ్ర స్థానంలో నిలిపామని ధీమా వ్యక్తం చేశారు, ప్రజా జీవితంలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలనున్నారు, పదవీ కాలంలో ప్రజాప్రతినిధులు ప్రజలతో మన్ననలు పొందడమే మీరు సంపాదించుకున్నది ఆస్తి అని అన్నారు, అధికారులు పెండింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలి సూచించారు, ప్రభుత్వాలు మారగానే ప్రజలు ఇబ్బందులు పడకూడదని ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, జడ్పిటిసి పురమల్ల లలిత, ఎంపీడీవో దివ్య దర్శన్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

**(మొదటి పేజి తరువాయి)**

మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి జరుగుతుందని నమ్మి కేసిఆర్ గ్రామాలకు పెద్ద పీట వేశారని అన్నారు. సర్పంచుల పదవి కాలం ముగిసే సమయంలో వారిని గౌరవించాలనే ఉద్దేశ్యముతో వారి హాయాంలోనే ప్రారంభోత్సవం చేశామన్నారు. నియోజక వర్గంలోని 106 గ్రామ పంచాయితీలు రెండు మున్సిపాలిటీ ల అభివృద్ధిలో ముందుంటానని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వారెవరు బిల్లులు చెల్లించకూడదన్నారు. గతంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ బిల్లులు కట్టవద్దని చెప్పారని, ఎవరైనా అధికారులు బిల్లుల కోసం వేధిస్తే ముఖ్యమంత్రి వీడియోతో పాటు తన వీడియోను చూపించాలన్నారు. ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వెంటనే అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సర్పంచ్‌తో పాటు పాలక వర్గాన్ని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ వనమాల సాదావా రెడ్డి, సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడివో కె. శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా

**(మొదటి పేజి తరువాయి)**

పాటగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వానికీ రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు.మండలంలోని మూడు గ్రామాల శివారు దస్తగిరి గుట్ట, సూరారం, జోన్నల రాశి గుట్ట,గుల్లకోట శివారు,కొండాపూర్ ప్రాంతాల్లో అక్రమ మట్టి రవాణా నిత్య కృత్యం అయ్యింది.ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా యదేచ్ఛగా తరలిస్తున్నా అడిగే నాథుడే లేడు. ఎండపల్లి నూతన మండలం గా ఏర్పడడంతో రాజారాంపల్లి,ధర్మారం ఎండపల్లి శివారు ప్రాంతాల్లో అక్రమ లే అవుట్ లు ఏర్పాటు చేస్తూ అక్రమ మట్టి రవాణా చేస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్ రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణా కు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోనీ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులందరికీ అవగాహన కల్పించి,విద్యార్థుల్లో కుష్టు వ్యాధి గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించి,అందులో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా లెప్రసి డీపీఎంవో లు దేవిసింగ్,హీర్యనాయక్ లు రాయికల్ మండల పర్యవేక్షనాధికారులు ప్రమీల, శ్రీధర్, రత్నమానిక్యం, ఏ.ఎన్.ఎం.ఫాతిమా, ఆశా కార్యకర్త వసంత, స్కూల్ హెడ్మాస్టర్ శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్, ఆడేపు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపెల్లి మున్సిపాలిటీలో సాధారణ సమావేశం

**సూర్య,కరీంనగర్ రూరల్,**

కొత్తపెల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన బుధవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సాధారణ సమావేశంలో 36 అంశాలు ప్రస్తావించగా వాటిలో రాబోవు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటికి ఇవి లాంటి ఆటంకం కలగకుండా దృష్టి సారించాలని కమిషనర్ ను మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆదేశించారు. పట్టణంలో దోమల నివారణకు తప్పకుండా ఫాగింగ్ చేయాలని, పలు వార్డులను అవసరమైన విద్యుత్ స్తంభాలను అత్యవసరంగా



తెప్పించి పోల్స్ వేసి వాటికి స్ట్రీట్ లైఫ్ బిగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. మున్సిపల్ ఏర్పడి నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు కౌన్సిలర్లకు ఆప్షన్ సభ్యులకు కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు సనిటేషన్ సిబ్బందికి ప్రత్యేక అభినందన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్,, కౌన్సిలర్లు వాసాల రమేష్,, జేరిపోతుల మొండయ్య,జేరిపోతుల అంజలి,మనుపాటి వేణుగోపాల్,, గుణాల విజయ, ఎస్ కే నాజియా,స్వర్గం వజ్రా దేవి, గండు రాంబాబు,చింతల సత్యనారాయణ రెడ్డి, వేముల కవిత,కో ఆప్షన్ సభ్యులు కట్ల మమత, ఎండి ఫక్రుద్దీన్,శెట్టిపల్లి ప్రభాకర్, షహనాజ్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో పారడైజ్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**

రేకుర్తిలోని స్థానిక పారడైజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్టు చైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని చైర్మన్ ఫాతిమారెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యములో మూడవ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఇటీవల కరీంనగర్ లో నిర్వహించగా ఈ పోటీలలో కరాటే విభాగంలో ఆరవ తరగతి విద్యార్థులు వందితా రెడ్డి, సమీక్ష, హరిణి, వి0ద్యశ్రీ, అనూన్య,పావని. నాలుగో తరగతి విద్యార్థులు ఎ. శశివర్ధన్,. రాజారణధీర్,ఎండి అహ్మద్ బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ మధు,ఏఓ కే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థికి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి ప్రతిష్ఠాత్మాక ఆర్యబట్ట గణిత్ చాలెంజ్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి తెలిపారు, బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ నరేందర్ రెడ్డి విద్యార్థిని వి. శ్రేయాష్ రెడ్డిని అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం ద్వారా రోజువారి కార్యకలాపాలను సునాయసంగా చేపట్టవచ్చని పలు సమస్యలను సులభంగా ఎదురుకోవడమే కాకుండా తగిన పరిష్కారాలను త్వరగతిన తెలుసుకోవచ్చునని అభిప్రాయపడుతు ప్రతిఒక్కరు గణితంలోని విషయాలను వివరణాత్మకంగా తెలుసుకోవడమే కాకుండా వాటిని సాధన చేసి పట్టుసాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## టాస్క్ నియామకాలను సద్వినియోగం చేసుకోండి

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



తెలంగాణ అకాడమీ ఆఫ్ సాఫ్ట్ స్కిల్స్ అండ్ నాలెడ్జి (టాస్క్) ద్వారా నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రాంగణ నియామకాలను చేపట్టడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్, కో ఆర్డినేటర్ గంగా ప్రసాద్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ అధ్యక్షతన " నైపుణ్యాలు ప్రాంగణ నియామకాలు " అనే అంశంపై వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో నైపుణ్యం ఉన్న విద్యార్థులకే బహుళజాతి సంస్థల్లో విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. విద్యార్థులు భయాన్ని, ఆందోళనను, నెగటివ్ దృక్పథాన్ని వదిలిపెట్టి, ఆత్మస్థైర్యాన్ని పెంచుకుంటూ నైపుణ్యాలను నేర్చుకున్నట్లయితే ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్స్ ట్రేన్నర్ ప్రవీణ్, మాధురి, కళాశాల టాస్క్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ తాళ్లపల్లి అజయ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు మేథ 2024 ఛాంపియన్ షిప్

**సూర్య,కరీంనగర్ రూరల్**

సోమవారంనాడు కరీంనగర్లోని ట్రినిటీ కాలేజి ఆఫ్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన నేషనల్ లెవల్ మేనేజ్మెంట్ మీట్ మేథ 2024లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ పి.జి. కళాశాల విద్యార్థినులు గెలుచుకున్నారు. ఈ సంధర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 25 నుండి జనవరి 29 వరకు అన్లైన్లో, జనవరి 30న వివిధ అంశాలలో జరిగిన తుది పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు పికాసో, ఆవిష్కార్, ప్రయోజ్య, బిజినెస్ క్విజ్ తదితర 14 అంశాలలో ప్రతిభ కనబరచారని, దీనితో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకొన్నారని తెలిపారు. చదువుతో పాటుగా వివిధ అంశాలలో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ భోదన ఉంటుందని, మేనేజ్మెంట్ ఫెస్ట వలన విద్యార్థులలో నిర్వహణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలులలో పాటు సమన్వయం పెరుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. కళాశాల విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, డా. బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖరెడ్డి, మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు జి.శ్రీనివాస్, యు.స్పష్ట, ఇసుష్మ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## శివాలయంలో కాంగ్రెస్ నేతల అన్నదానం

**సూర్య జమ్మికుంట**



ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో(బొమ్మల గుడి) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం మాట్లాడుతూ పేద ప్రజల కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బల్మూరి వెంకట్ చేసిన కృషి వెలకట్టలేనిదని వారు కొనియాడారు. బల్మూరికి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడానికి ఆశీర్వదించి అండగా నిలిచి తోడ్పాటు అందించిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావుతో పాటు మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో " తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ - 475 నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను కళాశాల ప్రిన్సిపల్ కె. రాజి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కంచారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ రాష్ట్ర నాయకులు చిట్టిబొమ్మల భాస్కర్, కౌన్సిలర్ కత్తెరశాల, జిల్లా ఉపాధ్యక్షులు శోభన్ బాబు, అధ్యాపకులు రవీందర్, కరుణ, కల్పన, సుమతి, జయపాల్ రెడ్డి, స్వప్న, శైలజ, కళాశాల సిబ్బంది జనత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలే దేశానికి పట్టుగొమ్మలు

**- ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ**

**సూర్య గన్నేరువరం**



గ్రామ పంచాయతీలే దేశానికి పట్టు గొమ్మలని, గ్రామం అభివృద్ధి చెందిన పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతు ందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాదాపూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కవ్వంపల్లి నీ శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి సంపత్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మార్గం మల్లేశం, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు భీమా ప్రొసీడింగ్ అందచేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణం ఒకటో వార్డు పరిధిలోని ఇరుగురాళ్ల లక్ష్మయ్య మృతి చెందగా తనకు వ్యవసాయ భూమి ఉండడంతో రైతు బీమా వర్తించింది. రైతు భీమా మంజూరు కాగా ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని మృతుడి భార్య ఎల్లమ్మకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ కొట్టే అశోక్, డీసీసీ కరీంనగర్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిటీరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న,మునిగాల సుధాకర్ గౌడ్, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని వివిధ మార్గాలలో డివైడర్ల మధ్య పెంచిన కొనో కార్పస్ మొక్కలను తొలగించాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్యకు పలువురు వినతి పత్రం అందజేశారు. ఈ మొక్కల వల్ల శ్వాసకోస వ్యాధులు ప్రబలుతున్నాయని, పైప్ లైన్లకు నష్టం వాటిల్లుతుందని, దానిని దృష్టిలో పెట్టుకొని వాటి తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, ఎంఆర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సహజీవనం చేస్తూ మహిళను హత్య చేసిన ఘటనలో నిందితుడికి కరీంనగర్ ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మీ కుమారీ యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 5 వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... 2022 నవంబర్ 1న కరీంనగర్ జిల్లా ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్గునూరులో అద్దెకు ఉంటున్న రాంకాలి(21)ని శ్యామ్ రాజ్ (29) అనే వ్యక్తి కట్టెతో కొట్టి హత్య చేశాడు. మధ్యప్రదేశ్ లోని బాలాఘట్ జిల్లా కర్ణాపూర్ తాలుకా బక్కర్ గ్రామానికి చెందిన వీరు మేస్త్రీ వద్ద పని చేసేందుకు వలస వచ్చారు. అల్గునూరులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న క్రమంలో వీరిద్దరి మధ్య వచ్చిన గొడవ కాస్తా ప్రాణం తీసేవరకు చేరింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న ఎల్ఎండి పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ కేసుకు సంబంధించిన సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరి శ్రీరాములు కోర్టులో ప్రవేశ పెట్టి విచారించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మీ కుమారి నిందితునికి యావజ్జీవ కారార శిక్షతో పాటు రూ. 5 వేల జరిమానా విధించారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక:**

సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా పాలకవర్గానికి, సిబ్బందికి బుధవారం వీణవంక మండల దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి కి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి, సర్పంచ్ లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధికి, సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ ప్రభా కర్,ఏఈ రాంబాబు, గ్రామ పాలకవర్గం, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.

**- అనుమతి లేకుండా సభలు సమావేశాలు నిర్వహించరాదు.... - మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.. - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఫిబ్రవరి1వ తేది నుండి 29 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.పి. హెచ్చరించారు. జిల్లా ప్రజలు పోలీసు లకు విషయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు. గడిచిన 30 రోజులో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 1044 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని ఇందులో 334 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా 3,19,500/- రూపాయల జరిమానలు విధించడం జరిగిందిని ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304- %××% కేసు లు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ ముమ్మరంగా డ్రంక్ అండ్



డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు , ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే.

**- ఆర్డీవో నర్సింహ మూర్తి.**

**సూర్య జగిత్యాల**



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లల దేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హు లేనని జగిత్యాల ఆర్డీవో కే.నర్సింహ మూర్తి అన్నారు.బుధవారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో కే.నర్సింహ మూర్తికి అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముద్రించిన సీనియర్ సిటీజీన్స్ పిలుపు ప్రత్యేక పుస్తకంను,2024 డైరీలను పుష్పగుచ్ఛంతో అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చున్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించే వీలుందన్నారు. గతంలో టీ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా సేవలు అందించిన సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్దుల సంరక్షణ చట్టం మేరకు తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో.తఫజుల్ ,సీనియర్ సిటిజన్స్ గౌరవ సలహా దారు జీ.ఆర్.దేశాయ్, పురుషోత్తమ రావు,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ,ఎం.డి.యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం భాస్కర్, ఉపాధ్యక్షులు ఎం.డి.ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్, నాయకులు వేముల దేవరాజం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాడర్,జిల్లా,డివిజన్,మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నుండి మున్సిపల్ డబ్బులు రికవరీ చేయాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అక్రమంగా మున్సిపల్ సిబ్బందిని గత పది సంవత్సరాలుగా తన సొంత అవసరాల కోసం ఉపయోగించుకుంటూ ఇళ్లలో వ్యకి గత పనులు చేయించుకు ంటున్నాడని, కోటి ఎనిమిది లక్షల రూపాయలు మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు నుండి రికవరీ చేసి కోరుట్ల మునిసిపాలిటీకి జమ చేయాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యేగా పనిచేసిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపాలిటీకి సంబంధించినటువంటి ఆరుగురు సిబ్బందిని తన వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వ ఖజానా నుండి ఇప్పటివరకు కోటి 8 లక్షల రూపాయలు చెల్లించారని, ఇది దారుణమని అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, దిలీప్, ఇంద్రాల హరీష్, సైదు గంగాధర్, తెలు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సిపిఐ ఎం నాయకులపై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్**

**సూర్య జగిత్యాల టౌన్**



సిపిఐ ఎం నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా సమితి సిపిఐ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదల కోసం ఉండడానికి ఇల్లు కావాలని పోరాటం చేస్తే సిపిఐ ఎం నాయకులపై అక్రమ కేసు వేసి జైలుకు పంపడమే కాకుండా వారిని నేరస్తులుగా పరిగణించి కోర్టుకు వస్తున్న సమయంలో బేడీలు వేయడం ఏమిటి అని ఇది ప్రజాస్వామ్య విలువలకు అద్దం పడుతుందా అని ప్రశ్నించారు. ఇల్లు లేని పేదల కోసం పోరాటం చేస్తే నేరం అవుతుందా ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ హక్కులు వినియోగించుకునే అవకాశం ఉంది అని అలాగే సిపిఐ ఎం నాయకులకు కూడా ఉందనే విషయం ప్రభుత్వం గ్రహించాలని అన్నారు, వాస్తవం భూ పోరాటం కాదు అని జగిత్యాల జిల్లాలో కమ్యూనిస్టు పార్టీల ఉనికిని లేకుండా చేసే ప్రయత్నం అన్ని పార్టీలు కాంగ్రెస్, టిఆర్ఎస్,బిజెపిలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని ప్రజలు ఎప్పుడు మౌనంగా ఉండరు అని సమయం వచ్చినప్పుడు వారి చైతన్యాన్ని ప్రదర్శిస్తారు అని నాయకులకు గుర్తించాలని అన్నారు. జగిత్యాల గడ్డమీద కమ్యూనిస్టుల కొత్త ఎం కాదని అది నిరంతరం నోరులేని దళిత బహుజనుల పక్షాన ఉంటుందని అధికారంలో ఉండే పార్టీలు గ్రహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న విశ్వనాథం, శ్రీ గాద దేవదాస్, ఎండి ముఖరం వెన్న మహేష్, కమ్యూనిస్టు నాయకుడు మూడుగం రాజలింగు పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ ప్రారంభం

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రంలో ప్రతిమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన ఓపెన్ జిమ్ ను ఆ సంస్థ అధినేత డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు బుధవారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ రావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జీవన శైలి వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని, చిన్నా పెద్దా తేడా లేకుండా బీ పీ,షుగర్,హార్ట్ ఎటాక్ లు చాలా పెరుగుతున్నాయని అన్నారు.యువత శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసం,ఆరోగ్యం కోసం ఈ ఓపెన్ జిమ్ ను అందిస్తున్నట్లు తెలిపారు.మన ప్రధాన మంత్రి మోడీ చెప్పినట్లు పిల్లలు మొబైల్ ఫోన్ల తో కాకుండా మైదానంలో ఉండాలని అన్నారు.ఖేలో ఇండియా స్ఫూర్తితో విద్యార్థులు,యువకులు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మద్యం లాంటి చెడు అలవాట్లకు యువత అలవాటు కాకుండా వ్యాయామం,క్రీడలు తోడ్పడతాయని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున మేడిపల్లి, తొంబర్రావ్ పేట్,పోరుమల్ల,వెంకట్రావ్ పేట్ సర్పంచ్ లకు, వార్డు మెంబర్ల కు గ్రామపంచాయతీ సిబ్బందిని డాక్టర్ వికాస్ రావు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ వరలక్ష్మి మహేందర్,ఉప సర్పంచ్ గొస్కి మధు,ఎంపీటీసీలు వినోద సాగర్, దాసు, కొండాపూర్ ఎంపీటీసీ మ్యాకల రాజు,వివిధ గ్రామాల సర్పంచులు, బీ జే పీ పార్టీ మండల ప్రెసిడెంట్ ముంజ శ్రీనివాస్, పార్లమెంటరీ ఇంచార్జ్ క్యాతం దశరథ రెడ్డి,మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్, నాయకులు తిరుమల్ రావు, జలపతి రెడ్డి,ఎస్ ఎన్ రెడ్డి, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రమాధకరంగా మారిన చెట్టు

**- పట్టించుకొని అధికారులు**

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ సమీపంలో గల చెట్టు రెండు సంవత్సరాల క్రితం ఎండిపోయి ఎప్పుడు విరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నిత్యం జన సంచారం ఉండే ఈ ప్రాంతంలో చెట్టు ప్రమాద వశాత్తు విరిగి పడితే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో ఈదురు గాలులు వీస్తే చెట్టు విరిగి పడటం ఖాయం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

## గ్రామ పంచాయతి పాలకవర్గానికి సన్మానం

**సూర్య గొల్లపల్లి**



గ్రామపంచాయతి పాలక వర్గం కాలపరిమితి నేటి తొ ముగియ నుండగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గొల్లపెల్లి గ్రామ పంచాయతి పాలకవర్గానికి గొల్లపెల్లి ఉపసర్పంచ్ మారమ్ రాజశేఖర్,వార్డు సభ్యులు,బొయపొతు శేఖర్,జనుప వెంకటేష్, నక్క లక్ష్మి,పడాల దేవవ్వ,కో అప్షన్ మెంబర్లు పల్లె నల్లకొండమ్, నాగుల చందుల కు చౌటపెల్లి తిరుపతి అద్వర్యమ్ లొ బుధవారం సన్మానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేశె అవకాశం లభించటమ్ ఒక అదృష్టం అన్నారు. ఎల్లప్పుడు ప్రజా సేవచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని అకాంక్షించారు ఈ కార్యక్రమం లొ ఫాక్స్ డైరెక్టర్ కచ్చు కొముురయ్య, సామల వీరాస్వామి, బొజనపు శ్రీనివాస్,ఎదులాపురమ్ బాస్కరాచారి,ముదామ్ సురెష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా టాపర్ ను అభినందించిన నోడల్ అధికారి

**సూర్య జగిత్యాల టౌన్**



గత విద్యా సంవత్సరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జిల్లా టాపర్ గా నిలిచిన జగిత్యాలకు చెందిన విద్యార్థిని షరీఫ్ ఉన్నీసాను జిల్లా నోడల్ అధికారి నారాయణ అభినందించారు. జగిత్యాల పట్టణంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ సి ఈ సి లో షరీఫ్ ఉన్నీసా జిల్లా టాపర్ గా నిలువగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినికి మెడల్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలియా మక్సూద్, తిరుపతి రెడ్డి, సమీనా, రుమానా, సంపత్ పాల్గొన్నారు

## బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి సర్వే నిర్వహించిన అధికారులు.

**సూర్య,రాయికల్**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయితీ రాజ్ శాఖ అధికారులు మండలంలోని బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్య నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు సర్వే నిర్వహించారు. పంచాయతీరాజ్ డిఇ.మిలిందు,వర్క్ ఇన్స్పెక్టర్ అజయ్ జగన్నాథ్ పూర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు జగన్నాథ్ పూర్ -బోర్నాపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు కొలతలు చేసి, నిధుల వ్యాయా అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలు త్వరలోనే బ్రిడ్జి పనులు ప్రారంభం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ నాయకులు పరాచ శంకర్, గ్రామ సర్పంచ్ ఆత్రం విజయ భీర్ష, మాజీ సర్పంచ్లు సిడం భీమ్,ఆత్రం భగవంత్ పటేల్, బోర్నపల్లి ఉప సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడిపెల్లి ఆంజనేయులు,గ్రామ నాయకులు సుధాకర్,పెందూర్ మారుతి, కృపాకర్, జగదీశ్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - విద్యతోనే ఉన్నత శిఖరాలకు - పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పదవ తరగతి పరీక్షల్లో వంద శాతము ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని సూచించారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదిలో విద్యార్థుల తో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, అందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాని ఉపాధ్యాయినీ లకు సూచించారు. చదువుకోవడం వల్లనే జీవిత భవిష్యత్తు మారుతుందని, మన తరం కాకుండా రెండు తరాలను మార్చే శక్తి మన చేతుల్లోనే ఉంటుందన్నారు. 20 సంవత్సరాలు కష్టపడి చదివితే 60 ఏళ్లు ఆదర్శ జీవితాన్ని గడుపుతామన్నారు. ఆసక్తితో చదువుతేనే ఉన్నత స్థాయిలో నిలబడి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చే అవకాశం మీ చేతుల్లోనే ఉంటుందన్నారు.



విద్యార్థులు హంసలాగా నీళ్లను పక్కకు నెట్టి పాలను స్వీకరించిన లాగా, తోటి విద్యార్థుల్లో చెడును పక్కనపెట్టి మంచిని స్వీకరించాలని సూచించారు. అమ్మాయిలు చదువుకుంటే ఆ కుటుంబం చదువుకున్నట్లేనని, మా అమ్మ చదువుకోవడం వల్లనే నేను ఈ స్థాయిలో ఉన్నానన్నారు. భగవంతుడు అందరికీ సమయము, మేథస్సు సమానంగా ఇస్తాడని దానిని వినియోగించుకున్న దాన్ని బట్టి మన జీవిత గమ్యం ఆధారపడుతుందన్నారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తుందని, ఈ పాఠశాలలో చదవడం మీరు అదృష్టవంతులన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా రాయాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. పాఠశాల రిజిస్టర్ ల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు సరియైన సమయానికి మెనూ ప్రకారం పెట్టాలని పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కు విద్యార్థులు అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట తహసీల్దార్ జాహెద్ పాషా, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఆర్ ఐ ఉదయశ్రీ, అడిషనల్ కలెక్టర్ సిసి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయునీలు సునీత, సంధ్యారాణి, సిబ్బంది దాసరి విష్ణు, సతీష్, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యయత్నం.

### -జాఫర్ ఖాన్ పేటలో ఘటన. - కొందరి వేధింపులు భరించలేనని సెల్ఫీ వీడియో.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



భూపంచాయతీ విషయంలో కొందరి గ్రామస్తుల వేధింపులు భరించలేక ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేటలో బుధవారం చోటుచేసుకుంది. జాఫరా?న్ పెట్ గ్రామానికి చెందిన బొజ్జం శివకృష్ణ సెల్ఫీ వీడియో లో పురుగుల మందు తాగి ఆత్మ యత్నానికి పాల్పడ్డాడు. భూమి పంచాయతీలో పెద్దమనుషుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపారు. బొజ్జం శివ అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాల క్రితం పోలీస్ స్టేషన్ లో జరిగిన భూమి పంచాయతీ విషయంలో అదే గ్రామానికి చెందిన కొంతమంది పెద్ద మనుషులు పంచాయితీని పెండింగ్ లో పెట్టి పైసల కోసం వేధింపులకు గురి చేయడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు బాధితుడు సోషల్ మీడియాలో పెట్టిన వీడియో వైరల్ అవుతుంది. పురుగుల మందును తాగిన శివకృష్ణను స్థానికులు గుర్తించి చికిత్స కోసం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు.

## గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో యం. జి.ఎన్.ఆర్.ఇ.జి. ఎఫ్ నిధులు ?20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ గాండ్ల మల్లేశం తో పాటు పంచాయతీ పాలకవర్గం పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా చైర్మన్ ఎన్నికైనా చింతపండు సంపత్ తో పాటు 10 మంది డైరెక్టర్లు ఎమ్మెల్యే సమక్షంలో చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని , పూర్తికాకుండా మిగిలి ఉన్న సిసి రోడ్ల నిర్మాణం కోసం 10 లక్షల నిధులు కేటాయిస్తామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతంలో తాలు పేరుతో కటింగ్ చేసి రైతులను ముంచారని, కనీసం కొనుగోలు చేసిన తర్వాత ట్రక్ షీట్ కూడా రైతులకు అందించలేదని ఆరోపించారు. ఇప్పుడు ఎలాంటి కటింగు లేకుండా చూసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, బండారు రామ్మూర్తి, గ్రామ సర్పంచ్ మల్లేశం, ఎంపిటిసి పుప్పాల నిర్మల శ్రీనివాస్, ఎంపీడీవో రాజు ఎంపీఓ సుదర్శన్, ఉప సర్పంచ్ ఓదెల రాజు , వార్డు సభ్యులు సరోజన కిషన్, అరుణ భాస్కర్, సరస్వతి రాజేశం, సుమలత సంపత్, శంకరమ్మ రాజలింగు, సందీప్ ,రవి , కాంగ్రెస్ నాయకులు సందవెన రాజేందర్, ఎడెల్లి శంకర్, ఉప్పు రాజు, పరమేష్, విజయ్, రాజేశం, కిషన్ , ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.1.80 కోట్ల వ్యయంతో ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ విస్తరణ

### -భూమి పూజ చేసిన జిఎం సుధాకర రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లోని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ లో రూ. 1.80 కోట్ల వ్యయంతో విస్తరణ పనులు చేపట్టడం జరిగిందని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు అన్నారు. ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ విస్తంణలో భాగంగా చేపట్టిన బి. ఎం. డి ట్రక్ షెడ్, సైకిల్ షెడ్, క్వాలిటీ ల్యాబ్, ఎస్.ఎం. ఓ షెడ్ మొదలగునవి నిర్మించడం కోసం బుధవారము ప్లాంట్ లో జరిగిన కార్యక్రమం నందు ఆర్జీ-3 జీ.ఎం నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం రీజియన్ లో గల ఉపరితల గనులకు మట్టి(ఓ.బి) వెలికితీత కోసం ఉపయోగించే పేలుడు పదార్థము ప్రస్తుతం ఈ ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ నుండి సంవత్సరానికి 30 వేల టన్నులను సరఫరా చేయడం జరుగుతుందని, ఇంకా దాని అవసరం నిమిత్తం ప్లాంట్ సామర్థ్యాన్ని సంవత్సరానికి 60 వేల టన్నులను సరఫరా చేయడానికి అవసరమైన అభివృద్ధి( విస్తరణ) పనులను సుమారు 1 కోటి 80 లక్షల వ్యయం తో చేపట్టడం జరిగినదని, నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్కరం భద్రతతో సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎన్. రమేష్, సివిల్ డీ.జీ.ఎం పద్మరాజు, మేనేజర్ శరవనన్, సివిల్ డివై ఎస్ ఈ ఎన్. రామకృష్ణ, సివిల్ సూపర్వైజర్ సమ్మయ్య లతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహా ప్రతిష్టాపన

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో అయ్యగారు సముద్రాల శ్రీనివాస చార్యులు వేదమంత్రాలతో చదువుల తల్లి జ్ఞాన సరస్వతి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రమేష్ ,ఎంపీఓ భాస్కర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ చిట్టంపల్లి అనిల్ కుమార్, వార్డు సభ్యులు , ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి గొర్రె సంతోష్ ,వెంకటేష్ ,శ్యామ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడి టీచర్స్ మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు( ఓదెలు), గ్రామ నాయకులు ముప్పిడి శంకరయ్య, మాచిడి లచ్చన్న, పొన్నం కొమురయ్య, పొన్నం బాలకృష్ణ, మార్చిడి వెంకన్న, మరియు గ్రామంలోని యువకులు కొండవేన ప్రభాకర్ యాదవ్, కొండవేన సుధాకర్ యాదవ్, నాడెం శ్రీనివాస్ , వేగోళపు సంతోష్, మట్ట ప్రశాంత్, వేగోళపు సందీప్, ,నాడెం రాజేష్ ,బండి రాకేష్ ,కొండవేన అశోక్ , దొమ్మటి కిరణ్ ,వేగోళపు అశోక్ ,పోలు రమేష్ ,వేగోళపు రంజిత్ ,వేగోళపు అనిల్., రాజ్ కుమార్ ,పల్లెర్ల శ్రావణ్, వేగోల కాంతు ,పిట్టల అనిల్, ఎరుకల కిరణ్ ,గుర్రాల దిలీప్ ,ఎరుకల ప్రదీప్ ,నేరెళ్ల ప్రదీప్ ,జాగిరి రమేష్ సాయిరాం తీగల అజయ్ నరేష్ మరియు పంచాయతీ సిబ్బంది ,గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




## తహశీల్దార్ కు వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండల మీసేవ నిర్వాహకులు తహసీల్దార్ రాజ్ కుమార్ , డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి లను కలిసి మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, కుంకుమల్ల సత్యనారాయణ, వెప్పల మహేందర్,బంక భూమయ్య, కనపర్తి రామకృష్ణ, సొల్లూరి మల్లేశం, సోల్లూరి రాజేందర్,కన్నం తిరుపతి, గుడుకందుల సురేష్,నాగుల మల్లేశం,అబ్దుల్ ఖదీర్,గట్టు నరేందర్,గన్నబోయిన సాగర్, యాంసాని నవీన్, అజయ్, రాజు తదతరులు పాల్గొన్నారు..

## ఆర్ ఓ ప్లాంటు, సైకిల్ లు వితరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని నిట్టూరు పాఠశాలలో డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ అనే స్వచ్ఛంద సంస్థ వారు 500 లీటర్ల నీటి ఆర్ ఓ ప్లాంటును, దూర ప్రాంతాల నుండి వచ్చే 23 మంది బాలికలకు సైకిల్ లను జమున ప్రవీణ్ లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మాధవి డీఈఓ, ఎం ఈ ఓ సురేందర్ లు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించేందుకు ముందుకొచ్చిన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి. లక్ష్మయ్య , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సర్పంచ్, వైస్ సర్పంచ్, మాజీ ఎస్ఎంసి అధ్యక్షులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఊరికి వచ్చే గ్యాస్ ఈ కేవైసీ పూర్తి చేస్తారు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ

**సూర్య ముత్తారం**



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్యాస్ ఈ కేవైసీ మార్చి 31, 2024 వరకు పూర్తిచేయాలని సూచించడంతో ముత్తారం మండలంలోని గ్యాస్ వినియోగదారులు ముత్తారం గ్యాస్ ఏజెన్సీకి వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలంటే ఇబ్బంది కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఏజెన్సీ వారితో మాట్లాడి ప్రతి గ్రామానికి వెళ్లి ఈ కేవైసీ చేసేటట్టుగా చూశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు. ఏ గ్రామానికి ఎప్పుడు వస్తారు ఒకరోజు ముందుగా ముందుగా గ్రామ కార్యదర్శికి తెలియపరుస్తామని, ఊరు చాటింపు వేయిస్తారని తెలిపారు. శ్రీధర్ బాబు స్పందించి ఏజెన్సీ వారితో మాట్లాడి నందుకు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కార్మిక రత్న అవార్డు కు ఎంపికైన అశోక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మిక రత్న నేషనల్ అవార్డు- 2024 సంవత్సరముకు హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ కేంద్ర కార్యదర్శి గోశిక అశోక్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించడం జరిగింది. అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఎన్నిక పత్రాన్ని హైదరాబాదులోని జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ సేవారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు ఈ అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందు తీసుకోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ఉద్యమకారులు, సంఘ సేవకులు ,రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజే స్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవార్డును ఫిబ్రవరి 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ కార్యక్రమంలో గోశిక అశోక్ కు నేషనల్ జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాధ వెంకటేశం పాల్గొన్నారు.

# ఎల్టా ఇల్లందకుంట ఆధ్వర్యంలో స్పెల్ రిసార్ట్ డ్రామా పోటీలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామ పోటీలను మండల ఇంగ్లీష్ భాష ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.సాంబయ్య, ముఖ్య అతిథులుగా ఎంఈఓ జమ్మికుంట విడపు.శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఎల్టా కన్వీనర్ సిహెచ్ వేణు మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష నైపుణ్యాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఇంగ్లీష్ భాష వచ్చినట్ల యితే సమాజంలో గౌరవం ఉంటుందని ఇలాంటి పోటీలలో అందరూ పాల్గొనాలని, మంచి విద్యా విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. తదుపరి



ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు అందరూ ఇంగ్లీష్ భాషలో చక్కటి ప్రావీణ్యాన్ని కనపరిచారని అలాగే మంచి విద్యను నేర్చుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాలకు సంబంధించిన అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని విజయాన్ని సాధించాలని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం స్పెల్ విజార్డ్ పోటీలలో ఓ.నిత్య కేజీబీవీ ఇల్లందకుంట పాఠశాల ప్రథమ స్థానం సాధించి జిల్లాకు ఎంపికైనారు. డ్రామా పోటీలలో జి.అభిలాష్ అండ్ టీం జెడ్పిహెచ్ఎస్ మల్యాల పాఠశాల ప్రథమ స్థానం సాధించి జిల్లాకు ఎంపికైనట్లు ప్రకటించారు. విజయం సాధించిన విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు హుజురాబాద్ ఆంగ్ల డిక్షనరీలను బహుమతిగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆంగ్ల ఉపాధ్యాయులు సిహెచ్ వేణు, డి.కిషన్, కే.సత్యం, నాగరాణి,పద్మ, సదానంద రెడ్డి, ఆర్.వేణుగోపాల చారి లు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు పెంపు

**సూర్య జగిత్యాల**

పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విధించిన గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని వివరించారు. బైక్, ఆటోలకు 80%, ఆర్టీసీ బస్సులకు 90%, ఇతర వాహనాలకు 60% డిస్కౌంట్ ప్రకటించింది.ఈ రాయితీ అవకాశాన్ని వాహనదారుల సద్వినియోగం చేసుకుని, వాహనాలపై ఎలాంటి జరిమానా లేకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఎంఆర్పిఎస్ రాయికల్ మండల నూతన కమిటీ ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి నిఘా భుమేష్ అధ్వ ర్యంలో ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమల గంగారాం,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఇట్టి ఎన్నిక లో భాగంగా రాయికల్ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది అని,మండల అధ్యక్షునిగా దొబ్బల వేణు, ప్రధాన కార్యదర్శిగా బెక్కం వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోనాగిరీ కిషన్,జిల్లా ప్రచార కార్యదర్శి మరంపల్లి రాజేందర్,ఎమ్మార్పీఎస్ నాయకులు బొల్లే అనిల్,సీనియర్ నాయకులు బాపురపు నర్సయ్య,పాలేపు బలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

**-ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏపిఏ డివిజన్ లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని ఏపీఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఫిబ్రవరి 05వ తేదీ నుండి వివిధ గనులలో, విభాగాల్లో నిర్వహించనున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో బుధవారం జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు జీ.ఎం కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించటం తో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించడం, సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ఏ విధంగా పనిచేయాలన్న విషయాలపై వివిధ గనుల లో, విభాగాల్లో ఉద్యోగులకు అవగాహన కల్పించే విధంగా మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జీఎం కార్యాలయం నందు ఆర్జీ-3 %డ% ఏపీఏ ఏరియా యూనియన్ ప్రతినిధులు, ఉత్తమ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్ఓటు జీఎం డి. బైద్య, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, సివిల్ డీ.జీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని కొండాపూర్ గ్రామం లో నూతన గ్రామ పంచాయతీ భవనమును బుధవారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం అని అన్నారు.కొండాపూర్ గ్రామ అభివృద్ధి లో సర్పంచ్ ప్రభాకర్ పాత్ర గణనీయంగా ఉందనీ చెప్పారు.అనంతరం గ్రామానికి ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత మొదటి సారి వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్, ప్రజలు వార్డు సభ్యులు సన్మానించారు.గ్రామ సర్పంచ్ ప్రభాకర్ ను ఉప సర్పంచ్, వార్డు భ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు గ్రామ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సామంతుల ప్రభాకర్, ఎంపిపి స్వర్ణలత, జడ్పీటీసీ ప్రశాంతి, ఎంపీటీసీ రాజేశ్వరి,ఎంపిడివో పద్మజ,తహసిల్దార్ రవికాంత్, ఎంపీవో ప్రవీణ్, మండల అధికారులు,నాయకులు, చిలివేరి నారాయణ, మల్లికార్జున్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డబ్బుతిమ్మయ్యపల్లి ఎంపీటీసీ డబ్బు జగన్ మోహన్ రెడ్డి, కొత్తపల్లి దిలీప్,జీవన్ రెడ్డి, నర్సయ్య,ఉప సర్పంచ్ కోలపురం రమేష్, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి మమత, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

**సూర్య- కోరుట్ల**

పట్టణంలో ని అర్బన్ కాలనీకి చెందిన ఇల్లెందుల గంగాధర్ (45 )అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో బుధవారం కుటుంబాన్ని పోషించలేక జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయం లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని మరణించినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుని సొంత గ్రామమైన కోనరావుపేట నుండి కోరుట్ల పట్టణానికి వచ్చి వృత్తి రీత్యా అవుసుల పని చేస్తూ జీవనం గడిపేవాడు, సరి అయిన పనులు లేక జీవితం మీద విరక్తి చెంది మరణించినట్లు తెలిపారు .ఇతని భార్య ఇల్లెందుల లత ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్సై %జు%.కిరణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గోరక్పూర్ ఎక్స్ ప్రెస్ కు బిజెపి నాయకులు స్వాగతం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ లో గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ హాల్టింగ్ ప్రారంభించారు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సూచనల మేరకు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశాలతో మంగళవారం నుండి ఆరు రోజులపాటు గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ జమ్మికుటలో హాల్టింగ్ ఇచ్చారు.మొదటి రోజు బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరై జండాఊపారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు,స్థానిక ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు తెలిపారు.ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు. యశ్వంత్ పూర్ హాల్టింగ్ కు కృషి చేసిన ఎంపి బండి సంజయ్ కి, కేంద్ర మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మల్లేష్, గూడూరి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల రాజేందర్, మాడ గౌతమ్ రెడ్డి, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం ఎన్నికను అడ్డుకోవడం దారుణం

**- ముక్కెర రాజు**

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి ఎన్నికను అడ్డుకోవడం దారుణమని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కోదండరాంపై కేసీఆర్ కుట్రలు కొత్తేమి కాదని, గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక రకాల దాడులకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో కోదండరాం పోటీ చేస్తే కోట్లు ఖర్చుపెట్టి ఓడించారని పేర్కొన్నారు. ఉద్యమ కారులపై కేసీఆర్ చేస్తున్న కుట్రలను, నిర్బంధాలను తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ఉద్యమకారులు వ్యతిరేకించాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రజల నుంచి శాశ్వతంగా కేసిఆర్ ను దూరం చేసే రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించినందుకు ధన్యవాదములు

**- సర్పంచ్ ఆవాల అరుంధతి - గిరిబాబు**

**సూర్య, వీణవంక**



ఐదేళ్ల పాటు సర్పంచ్ పదవిలో ఉన్న మాకు గ్రామ అభివృద్ధికి సహకరించిన కొండపాక గ్రామ ప్రజలకు కొండపాక సర్పంచ్ ఆవాల అరుంధతి - గిరిబాబు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల తోడ్పాటు మరువలేనిదని, ఈ ఐదేళ్లలో గ్రామాన్ని ఐదు తరాల ముందుకు అభివృద్ధి చేశామననే విషయాన్ని పంచుకుంటున్నారు. ఇంతకాలం సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, అధికారులకు, ప్రతిఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బల్మూరి ప్రమాణస్వీకారానికి తరలిన కాంగ్రెస్ నేతలు

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఎంపికైన డాక్టర్ బల్మూరి వెంకట నరసింగ రావు హైదరాబాద్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా హుజురాబాద్ ప్రాంతానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం బల్మూరు వెంకట్ కు వారు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మైనారిటీ అధ్యక్షులు ఎండి. అఫ్సర్, చొప్పదండి విజేందర్, రమేష్ జక్కుల, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న అధికారిని పరామర్శించిన సీఎంఓఏఐ అధ్యక్షుడు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో డివైఎస్ఇ గా విధులు నిర్వహిస్తున్న కే. శ్రీకాంత్ అనారోగ్య కారణంగా ఈ నెల 28 న గోదావరిఖని ఏరియా ఆసుపత్రి లో చేరారు. వారిని ఆర్జీ-3%డ% ఏపీఏ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి. హెచ్. వెంకట రమణ, ఉపాధ్యక్షుడు టీ.నాగేశ్వర రావు, సెక్రెటరీ జీ. శ్రీనివాస్, సేఫ్టీ అధికారి ఎం. డి.ఆసిఫ్ యాసిన్ లు పరామర్శించారు. వారి ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం డి.వై.సి.ఎం.వో డాక్టర్ కిరణ్ రాజ్ ను కలసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు రెఫరల్ చేయాలని కోరగా, శ్రీకాంత్ ను హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రి పంపించారని అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ తెలియజేశారు.

## ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ల పై అవిశ్వాసం.

**-కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**సూర్య,రాయికల్**

పిబ్రవరి 16న ఉదయం 11 గం.లకు రాయికల్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి లపై అవిశ్వాసం పెట్టాలని సొంత బిఆర్ఎస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 16న అవిశ్వాస ప్రత్యేక సమావేశం నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష కౌన్సిలర్ లకు నోటీస్ లు జారీ చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు.ఇట్టి నోటీస్ లు సమస్త కౌన్సిలర్ లకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## స్వశక్తి మహిళలకు అవగాహన

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పదవ డివిజన్ రామ్ నగర్ లోని స్వశక్తి భవనం లో బుధవారం పర్యావరణ శాఖ ఇంజనీర్ మధుకర్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రియదర్శిని చెత్తను రీ సైకిలింగ్ చేయడం పై స్వశక్తి మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంట్లోనే తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేయడం, తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేయడం, ఇలా తయారయిన కంపోస్ట్ ను మొక్కలకు ఎరువుగా ఉపయోగించడం, పొడి చెత్త కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి స్వయం ఉపాధి గా మలుచుకోవడం తదితర అంశాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా ఆర్.పి లు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

**- సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి -మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 16 అంశాల ఎజెండా ఆమోదం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సిరిసిల్ల పట్టణంలో నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిందని చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి తెలిపారు.బుధవారం పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి అధ్యక్షతన పురపాలక సంఘం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఇటీవల మృతి చెందిన గత పాలకవర్గపు మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనుకయ్యకు స్మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను మరియు పురపాలక సంఘ పట్టణ అభివృద్ధినీ దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 16 అంశాలతో కూడిన ఎజెండాను ఈ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టి, పాలకవర్గ సభ్యులతో చర్చించి



సమావేశంలో ఆమోదించుకోడం జరిగిందని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా పురపాలక సంఘానికి సంబంధించిన డంపింగ్ యార్డ్ లో పవర్ బోర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట ప్రహరీ గోడ నిర్మించుటకు కౌన్సిల్ ఆమోదించిందని తెలిపారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఆయా ప్రాంతాలలో మంచినీటి సరఫరా కొరకు పైపులైన్ లు ఏర్పాటు చేయడం గాను 25 లక్షల రూపాయల నిధులను కేటాయించుకుంటూ ఆమోదించుకోవడం జరిగింద న్నారు. అదేవిధంగా పురపాలక సంఘ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన పురపాలక సంఘ సేవలు అందించేలా పలు అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించుకుని ఆమోదించుకుంటు కౌన్సిల్ తీర్మానలు చేయడం జరిగింది అన్నారు.గతంలో సిరిసిల్ల అభివృద్ధిలో భాగంగా విలీన గ్రామాలను పట్టణానికి కలుపుతూ లింక్ రోడ్ల ఏర్పాటు, వివిధ జంక్షన్ అభివృద్ధి, మురికి కాలువల నిర్మాణం వంటి మొదలగు మౌలిక వసతులు ప్రజలకు కల్పించడం కోసం 40 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించగా, అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్



ప్రక్రియ పూర్తిచేసుకుని పనులు చేపట్టే దశలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులు నిలిపివేయబడ్డాయన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇట్టి అభివృద్ధి పనులు చేపట్టేలా అనుమతులు ఇప్పించాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. అదేవిధంగా ఈ పాలకవర్గం ఏర్పాటై నాలుగు సంవత్సరాలు గడిచాయని, మిగిలిన ఈ చివరి సంవత్సరకాలం కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా సిరిసిల్ల ఎప్పటికీ నిలిచి ఉండేలా పాలకవర్గ సభ్యులందరం సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుల్ని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

**-నిలువు దోపిడి చేస్తున్న ముఠామేస్త్రిలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇతర రాష్ట్రాలు మంచి వలస వచ్చిన కార్మికులను మేస్త్రీలు నిలువ దోపిడీ చేస్తున్న ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి ఆరోపించారు. బుధవారం పెద్దూరు,వెంకటాపూర్ శివారులో వ్యవసాయ భూముల్లో ప్లాస్టిక్ కవర్లతో గుడిసెలు కట్టుకొని కుటుంబాలతో జీవిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులతో సిపిఐ నాయకులు మాట్లాడారు. ఇతర రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, బీహార్ చత్తీస్గడ్,యూపీ లాంటి ప్రాంతాల నుండి సుమారు 5000 పైచిలుకు కార్మికులు కుటుంబాలతో సిరిసిల్ల ప్రాంతంలో జీవిస్తున్నారని వీరికి ఎటువంటి కనీస సదుపాయాలు ఇవ్వకుండా వారి ముఠామేస్త్రిలు వీరితో పని చేయించుకుంటూ విపరీతమైన శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు ఏడు సంవత్సరాల నుండి ఇదే ప్రాంతంలో పనిచేస్తున్నప్పటికి ప్రభుత్వాధికారుల నుండి కనీసం భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన లేబర్ కార్డులు కూడా ఇవ్వలేదని, ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు అందాల్సిన ప్రభుత్వ సదుపాయాలు ఏవి కూడా వీరికి రావడంలేదన్నారు. వీరి కుటుంబంలోని పిల్లలకు విద్యాకు కూడా దూరమవుతున్నారని, వీరిని ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన ముఠామేస్త్రిలు కుటుంబంలోని భార్యాభర్తలకు కనీస వేతనం చెల్లించకుండా వెయ్యి రూపాయలకే పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి వలస కార్మికుల శిబిరాలను సందర్శించి వారికి ప్రభుత్వం నుండి రావలసిన సదుపాయాలు కల్పించాలని, కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్న ముఠామేస్త్రిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంతం రవి డిమాండ్ చేశారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని అధ్యాపకుల ప్రచారం

**సూర్య రుద్రంగి**



ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నాణ్యమైన విద్య కోసం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి అంటూ అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులు, డిజిటల్ తరగతుల విద్యభోదన, డిజిటల్ లైబ్రరీ వంటి ప్రత్యేకలతో విద్యాబోధన చేయడం జరుగుతుంద న్నారు. టీఎస్ కేసీ ద్వారా విద్యార్థులల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు జాబ్ మేళా నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కీర్తి రాజేష్, అర్జున్, జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ గంగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలను సిరిసిల్లలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.గద్దర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గద్దర్ ఒక చరిత్ర అని ప్రపంచమే ఆయనను గుర్తించిందని అన్నారు.బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం తన పాట ద్వారా ఉద్యమించిన పోరాటయోధుడు గద్దర్ అని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు దాకా ఆయన కన్న కలల్ని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్,సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు,గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్,కాముని వనిత,వెలుముల స్వరూప, సూర దేవరాజు,ఆడపు చంద్రకళ,మ్యాన ప్రసాద్, జలగం ప్రవీణ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ సాధన జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి రాకుండా కేసీఆర్ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిరిసిల్లలో అఖిలపక్షం నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ప్రొఫెసర్ కోదండరాంను ప్రస్తుత ప్రభుత్వం గుర్తించి గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ పదవి ఇస్తే దానిని అడ్డుకోవడానికి కేసీఆర్ కోర్టుకు వెళ్లడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ సిపిఐ,తెలంగాణ సమితి నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజం అంతా కోదండరామును గుర్తించినప్పటికీ కేసీఆర్ ఇంకా గుర్తించడం లేదని ఆయనకు వస్తున్న ఎమ్మెల్సీ పదవిని అడ్డుకోవడా నికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. మొన్నటి ఎన్నికల్లో కేసీఆర్ కు ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఇంకా ఇలాంటి నీచపు చర్యలు పాల్పడడం సరికాదన్నారు. ఇప్పటికైనా కోర్టులో వేసిన కేసును వెనక్కి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ కన్వీనర్ గోనె ఎల్లప్ప,తెలంగాణ వికాస సమితి అధ్యక్షుడు బొజ్జ కనకయ్య డిమాండ్ చేశారు.






## వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్రవ్యాప్తంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు అవుతున్నారని వెంటనే పక్కాభవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.హాస్టల్లో మరుగుదొడ్లకు తలుపులు లేక,విద్యార్థులకు స్నానాలకు శీతాకాలం లో వేడి నీళ్లు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.వసతి గృహాల్లో గీజర్లను ఏర్పాటు చేయాలని అంతే కాకుండా దుప్పట్లు పంపిణీ చేయాలని వారికి నాణ్యామైన ఆహారం అందించాలని,అవసరం అయినా మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు.వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించా లని జిల్లా అధికారులను,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నవీన్,సందీప్,నరేష్, అరుణ్,మనీ,కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈ - పంచాయతీ ఆపరేటర్ కు నివాళులు అర్పించిన అధికారులు..

**సూర్య బోయినపల్లి**

వెల్గటూర్ మండలం ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ విధులు నిర్వహిస్తూన్న మ్యాన సంతోష్ మరణించినందున ఆయన మృతికి సంతాపంగా బోయినిపల్లి మండలం లో తోటి ఉద్యోగలు సంతోష్ చిత్రపటానికి నివాళులు అర్పించరు. తమకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. బోయినిపల్లి ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి, ఎంపీ ఓ తిలక్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్స్ పాల్గొన్నారు

## పౌర హక్కుల దినోత్సవం

**సూర్య రుద్రంగి**



పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో తాసీల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ తర్రె ప్రభలత గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ గారి ఆదేశాను సారము పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని, భారతరాజ్యాంగం ప్రజలందరికి సమానమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కులం పేరుతో దూషించవద్దని, ఎవరైనా కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ బాపురెడ్డి, ఆర్ ఐ నవీన్, కార్యదర్శి రాందాస్, నాయకులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆరాధనోత్సవాలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు రెండవ రోజు పలువురు కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. హరికథ, వైలెన్ కచేరీ, నృత్య ప్రదర్శన చేశారు. భక్తులు కార్యక్రమాలను వీక్షించారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.

# రాజన్న భక్తుల వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం

## - ఇన్చార్జి ఈవో పర్యవేక్షణ లేక భక్తుల ఆగచాట్లు



**సూర్య వేములవాడ టౌన్**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయం అంటే ఎంతో ప్రాముఖ్యత చారిత్ర కలిగిన ఆలయం నిత్యం వేలాదిమంది భక్తులతో కళకళలాడుతూ ఉంటుంది స్వామివారి దర్శనానికి ఎక్కువగా పేద మధ్యతరగతి భక్తులే అధికంగా వస్తుంటారు అయితే భక్తులకు మాత్రం ఆరా కొర వసతులే ఉన్నాయి అధికారులపై పర్యవేక్షణ చేయవలసిన ఆలయ ఈవో పట్టించుకోక పోవడంతో భక్తుల కష్టాలను తీర్చే వారే లేకుండా పోయారు త్వరలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర దృశ్య ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని తర్వాతనే మేడారం సమ్మక్క సారక్క అమ్మవార్లను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఈ నేపథ్యంలో రాజన్న ఆలయానికి రోజురోజుకీ భక్తుల తాకిడి మహా శివరాత్రి జాతరను తలపించేలా ఉంది అయితే రాజన్నకు కానుకల వర్షం కురుస్తున్న భక్తులకు మాత్రం సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతూ వస్తున్నారు భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలకు జవాబు ఏది అంటే ఆలయానికి పర్మనెంట్ ఈవో లేకపోవడం అని చెప్పుకోవచ్చు ఇంచార్జ్ ఈవోగా కొనసాగుతున్న కృష్ణ ప్రసాద్ వారంలో రెండు రోజులు వేములవాడలో నాలుగు రోజులు హైదరాబాదులో ఉండడంతోనే భక్తుల బాధలు పట్టించుకునే వారే లేరని వాదనలు వినిపిస్తున్నాయి రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయలు వస్తున్న రాజన్న ఆలయం పై రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని సామాన్య భక్తులు మండిపడుతున్నారు అధికారులతో నామమాత్రపు సమావేశాలు ఎన్ని ఏర్పాటు చేసిన ఫలితం లేదని అసలే సమ్మక్క సారక్క జాతర ఆ తర్వాత మరో పది రోజులు తిరగకముందే మహాశివరాత్రి జాతర నేపథ్యంలో లక్షలాది భక్తులు రాజరాజేశ్వరుని దర్శించుకునేందుకు వస్తారు రాజన్న ఆలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది దర్శనానికి వస్తున్న రాజన్న భక్తుల పట్ల ఎంతో ఓపిక సహనంతో ఉండి భక్తుల మనోభావాలు కాపాడాలని రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని భక్తులు కోరుతున్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య- గోదావరిఖని:**



రామగుండం మున్సిపల్ కార్పొరే షన్ పరిధిలోని జనగామ గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శంకుస్థాపన చేశారు. ఆరవ డివిజన్ సప్తగిరి కాలనీ లో పట్టణ ప్రగతి నిధులు రూ.45.00 లక్షలతో సిసి రోడ్డు, తొమ్మిదవ డివిజన్ జనగామ లో పట్టణ ప్రగతి నిధులు రూ.20 లక్షలతో సిసి రోడ్డు, రూ.15 లక్షల సిడిపి నిధులతో రెండు సామాజిక భవనాలు, రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రహారీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలుతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కాల్వ స్వరూప శ్రీనివాస్, జనగామ కవితా సరోజినీ, మహంకాళి స్వామి , ముస్తాఫా, వేగోలపు రమాదేవి శ్రీనివాస్, ధాతు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఎస్.ఇ చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనలు నడిపిన 1044 మంది పై కేసుల నమోదు

## - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్య జగిత్యాల**

గడిచిన 30 రోజులో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 1044 మంది వ్యక్తులను పట్టుకోవడం జరిగింది అని ఇందులో 334 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా రూ 3,19,500 జరిమానలు విధించడం జరిగిందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-II కేసు లు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు , ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహంచాలనీ హెచ్చరించారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటా.

## - పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

**సూర్య,రాయికల్**



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేత ప్రత్యేక నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తూ, ప్రజలందరికీ అండగా ఉంటానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.గ్రామంలో దాదాపు రూ. 40 లక్షల నిధుల వ్యయంతో చేపట్టనున్న పద్మ నాయక సంఘంలో నూతన బోరును, తెనుగువాడ,అత్తినేనివాడ, ఎంబారివాడ,మందాటి నుండి D53 కెనాల్ వరకు ఫార్మేషన్ రోడ్డు మరియు పలు వార్డులలో రోడ్లు,డ్రైనేజీల అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతున్నదని,గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,యత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి, అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంబారి రమేష్, పురోహితులు అంగడి వినయ్,వార్డు సభ్యులు ఉరుమడ్ల వాసు,ఎంబారి సురేష్,ఎండి ముజాజ్, కొప్పుల దేవి,భోగ అనిత స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజాహిత పాలనే ప్రభుత్వ లక్ష్యం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం - పల్లె దావఖాన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

**సూర్య మల్యాల**



ప్రజాహిత పాలననే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు బుధవారం మల్యాల మండలం లోని సర్వపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నూతనభవనం ముత్యంపేట గ్రామంలో పల్లె దావఖాన ను ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం ప్రారంభించారు లంబాడి పల్లి ప ప్రైమరీ పాఠశాలలో నూతన గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారుఅలాగే మల్యాల లో ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహంనూకపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఏ ఏర్పడిన నుండి ఇప్పటివరకు ప్రజా సంక్షేమ ఒకవైపు ప్రభుత్వం పథకాలు అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మౌనికసర్వపూర్ సర్పంచ్ గడికొప్పుల రమేష్ ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి లంబాడి పల్లి సర్పంచ్ కట్కూరి తిరుపతి నూకపల్లి సర్పంచ్ మారంపల్లి సరోజన గంగాధర్ మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి ముత్యంపేటమాజీ బత్తినిశ్రీనివాస్ గౌడ్ యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి శనిగరపు తిరుపతినక్క అనిల్ హరినాథ్ మర్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరు మండల సర్పంచులకు ఘన సన్మానం

## - నాయకుడనేవాడు ప్రజల సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూ ఉండాలి - రాజకీయ నాయకులకు రిటైర్ మెంట్ ఉండదు

## - మాజీ పార్లమెంటు సభ్యులు: బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య -మానకొండూర్**



గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని మాజీ పార్లమెంట్ సభ్యు లు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూరు లోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో మానకొండూరు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో మండల సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, కరీంనగర్ మాజీ పార్లమెం ట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆయా గ్రామాల సర్పంచులను శాలువా కప్పి బుకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానకొండూరు మండల గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని వారి పనితీరును కొనియాడారు. పదవిలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రజలకు చేరేంతవరకు ప్రజా సమస్యల నిరంతరం పోరాటం చేయాలని సర్పంచ్లకు సూచించారు. రాజకీయాలలో రిటైర్ మెంట్ ఉండదని నిరంతరం ప్రజల్లో ఉంటే అవకాశం వచ్చినప్పుడు పదవులు అవే వస్తాయన్నారు.మానకొండూరు మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి సాధించిందని సర్పంచులకు వ్యక్తిగతంగా ఇబ్బందులు తలెత్తిన గ్రామ అభివృద్ధిలో వారు ఎలాంటి వెనకడుగు వేయలేదన్నారు. శానిటేషన్, హరితహారం, వైకుంఠధామాలు, గ్రామాల శుభ్రత వాటిలో ముందు వరుసలో నిలిచి కేంద్ర ప్రభుత్వంచే రాష్ట్రానికి అవార్డులు వచ్చాయంటే అది గ్రామ సర్పచుల గొప్పతనం అన్నారు.మీ తర్వాత వచ్చే సర్పంచులకు మీరు పడ్డ కష్టం, వారికి ఫలంగా అందుతుందన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన, తాను అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వినోద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

